# అమిత్ షా రాజీనామా చేయాలి

• సిద్దిపేట ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్



నిరసన తెలుపుతున్న అడ్వకేట్ అసోసియేషన్ సభ్యులు

సిద్దిపేట ప్రతినిధి, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : సాక్షాత్తు పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దానికి నిరసనగా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ సిద్దిపేట కమిటీ ఆధ్వర్యంలో కోర్టు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ళ రవిబాబు న్యాయవాది మాట్లాడుతూ అరే బాయ్ అమిత్ షాజీ ముమ్మాటికి మా భగవానుడు బాబా సాహెబ్ అంబేద్కరే మీరన్నట్టుగా ఏ భగవానుడు కూడా ఈ దేశ ప్రజలందరి బతుకులు మార్చలేకపోయారు కానీ ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజలని వేల సంవత్సరాలుగా అణిచివేసి ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా బానిసత్వంలోకి నెట్టివేసిన చరిత్ర మీ భగవానులది మీ అగ్రవర్ణ సమాజానిది చివరికి మీరు నిరంతరం పలుకుతున్నా రామ నామం కూడా ఆ శ్రీరాముడు కూడా ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజల బతుకులను ఏమాత్రం మార్చలేకపోయాడు కానీ నిజంగా మీరన్నట్టే దేవుడు అంబేద్కర్ ఈ కోట్లాది పీడిత వర్గాల ప్రజల తలరాతలను చివరికి మీ తలరాతలను కూడా భారత రాజ్యాంగం అనే పవిత్ర గ్రంథం ద్వారా ఈ దేశ తలరాతనే మార్చినటువంటి ఘనుడు ఈ పని చేయటానికి మీ అగ్రవర్ణాలలో ఎవడు లేడు అనే అక్కసుతో మీ అంతర కుట్ర అంతరంగ ఉన్న మీ ఓర్వలేనితనం బయల్పడింది ఇక కాస్కో మిస్టర్ అమిత్ షా జీ ఈ దేశ ప్రజలకు మీరెంటో మీ వెనకాల ఉన్న మీ సంఘ పరివార్ ఏంటో భారత రాజ్యాంగం పట్ల అది నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల మీ కుట్ర బయటపడింది వెంటనే మీ వ్యాఖ్యలని వెనక్కి తీసుకొని దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలి. లేదంటే ఏ భారత రాజ్యాంగం ద్వారా నైతే మీరు కూర్చున్న కుర్చీ ఉందో వెంటనే ఖాళీ చేసి రాజీనామా చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మీ కుట్రని దేశ ప్రజలందరికీ తెలియజేసి మిమ్మల్ని ఎసీసే పరిస్థితి రాబోతా ఉందన్నారు. అదేవిధంగా నాటినుండి నేటి వరకి మీ అగ్రవర్ణ రాజకీయ పార్టీలు అయినటువంటి కాంగ్రెస్ పార్టీ, సోషలిస్టు, కమ్యూనిస్టుల పేరుతో మరియు ఇతర అగ్రవర్ణ సమాజ రాజకీయ పార్టీలన్నీ కూడా భారత రాజ్యాంగానికి అంబేద్కర్‌కి అడుగడుగునా అడ్డుపడుతున్న శక్తులే కనుక ఈ దేశ అట్టడుగువర్గాల ప్రజల బ్రతుకులు నేటికీ మారకుండా కుట్ర పన్నుతున్నారు. ఈ దేశ మెజారిటీ ప్రజలైన అట్టడుగు వర్గాల ప్రజల బ్రతుకులు మారాలంటే వందకి 100శాతం భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయగల అట్టడుగు వర్గాల నాయకత్వమే ఈ దేశానికి శిరోధార్యం అని అన్నారు. సీనియర్ న్యాయవాది ఏ బాపురావు మాట్లాడుతూ బీజేపీ పాలనా మీ కుట్రలు ఇక చాలు మీరు నిరభ్యంతరంగా తప్పుకోవచ్చు లేదంటే మేమే తోసేసేటువంటి పరిస్థితులు కూడా తీసుకొస్తాము ప్రపంచంలోకెల్లా అతి గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ మీ అవమానించడం అంటే ఈ దేశ అట్టడుగు వర్గాల ప్రజలందరినీ అవమానించినట్టేనని అందుకు వెంటనే అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. యాదగిరి, జె.యాదగిరి ప్రకాష్, ప్రసాద్, ప్రవీణ్, లావణ్య, అరుణ, లయ రాజ్ కుమార్, పర్వతం రాములు వెంకటేష్ శ్రీనివాస్ రాజేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్ ఫామ్ పంటలను

# రైతులు సాగు చేయాలి

• వ్యవసాయాధికారి మల్లేష్



మొక్కలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి మల్లేష్

మిరుదొడ్డి, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : అధిక లాభాలు వచ్చే ఆయిల్ ఫామ్ పంటలను రైతులు సాగు చేయాలని వ్యవసాధికారి మల్లేష్ సూచించారు. సిద్దిపేట జిల్లా మండలం చెప్యాల గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుచేసిన పంటలను ఉద్యానవన శాఖ, ఆయిల్ ఫెడ్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించడంతో పాటు రైతులకు సలహాలు, సూచనలు తెలియజేశారు. రైతులు కేవలం వరి పంట వైపే కాకుండా ఆరు తడి పంటలను సాగు చేయాలన్నారు. ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలతోపాటు డ్రిప్పు పరికరాలను అందజేస్తుందన్నారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి పంటలను సాగు చేసి, ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు చేసిన మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. రైతులు ఇప్పటికైనా ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి రమేష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రశాంత్ పలువురు పాల్గొన్నారు.

### అంబేద్కర్‌ను అవమానించిన

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- దళితుల పట్ల బీజేపీ చిత్తశుద్ధి బయటపడింది
- కేంద్ర మంత్రి అమిత్ షా ఫ్లెక్సీ దగ్ధం
- డీసీసీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్



అమిత్‌షా ఫ్లెక్సీ దహనం చేస్తున్న నేతలు

సిద్దిపేట ప్రతినిధి, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : రాజ్యసభ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానించిన కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డీసీసీ జిల్లా అధ్యక్షుడు నర్సారెడ్డి, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యసభలో బిజెపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమాన పరిచారని అంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా చిత్రపటం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను బిజెపి అవమాన పరిచారని అంటూ కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర ఎంపీలు అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని ప్రశ్నించేందుకు పార్లమెంట్ రాజ్యసభ వెళుతుండగా బిజెపి నాయకులు వీధి గుండాల్లాగా వ్యవహరిస్తూ అడ్డు పడ్డారని అన్నారు. బాధ్యతమైన పదవిలో ఉండి రాజ్యాంగాన్ని రాసిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్‌పై వ్యంగ్యంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. బిజెపిది మొదటి నుంచి దళితుల పట్ల వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని వాళ్ళ చిత్తశుద్ధి ఇప్పటికైనా బయటపడిందని దళితులు ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. అంబేద్కర్‌ని అవమాన పరిచిన వారికి పుట్టగతులు ఉండవని బిజెపి వచ్చే ఎన్నికల్లో వారి పతనానికి వారే నాంది పలికారని అన్నారు. అధికారంలో ఉన్న అహంతో ఇలా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. నిండు సభలో అంబేద్కర్‌ని విమర్శిస్తున్న సమయంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రధానమంత్రి మోడీ అమిషాను వెనుక వేసుకురావడం సిగ్గుగా ఉందని అన్నారు. అమీషా దేశ ప్రజలందరికీ శిరస్సు వంచి క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పార్టీ విడిచిపెట్టదని అన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



బెజ్జంకి, డిసెంబర్ 19(ఆంధ్రప్రభ): మండలంలోని పోతారం గ్రామంలో డ్రైనేజీ పనులకు గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రైమరీ స్కూలుని సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ కర్రావుల సందీప్, లింగాల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు ముక్కెర కొమురయ్య, జిల్లా ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కోడిమూజ బాబు, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ ,కార్యదర్శి శంకర్, నాయకులు మాజీ సర్పంచ్ ముక్కెర భారతవ్వ ,సంపతి శంకర్ , సుమన్ మొగిలి రాజయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు తొల శ్రీకాంత్,సోషల్ మీడియా కన్వీనర్ కుంట.హరికృష్ణ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి



ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలిస్తున్న కమిషనర్ వసంత

ఆమనగల్, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలని కమిషనర్ వసంత అన్నారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కమిషనర్ వసంత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ మార్గనిర్దేశాలను అనుసరించి సర్వేలో పూర్తి పారదర్శకత పాటించాలని ఆమె సూచించారు. సర్వే ఆధారంగానే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వే అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్, సిబ్బంది షర్పు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను తొలగించి మరమ్మతులు చేపట్టాలి



చిట్యాల సంపత్

సిద్దిపేట ప్రతినిధి, డిసెంబర్ 19 (ఆంధ్రప్రభ) : హుస్నాబాద్ నుంచి అక్కన్నపేట మీదుగా జనగామకు వెళ్ళే రహదారికి ఇరువైపుల చెట్లను తొలగించి పాతకాలం నాటి బ్రిడ్జిలను తొలగించి కొత్త బ్రిడ్జిల నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని బీఆర్ ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు చిట్యాల సంపత్ అన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 30.12.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942511164 | పోలీస్ పి.రెడ్డి | తండ్రి కిష్టారెడ్డి | 1 80 2 రాంసాన్‌పల్లి, ఆందోల్ మండలం, రంసాన్‌పల్లి, మెదక్, తెలంగాణ 502270 | 18-04-2024 | 551863.25 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942511291 | పోలీస్ పి.రెడ్డి | తండ్రి కిష్టారెడ్డి | 1 80 2 రాంసాన్‌పల్లి, ఆందోల్ మండలం, రంసాన్‌పల్లి, మెదక్, తెలంగాణ 502270 | 27-04-2024 | 279667.49 |

**వేలం తేది : 30.12.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్